మామిడిపండ్ల మార్కెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సురేఖ

వరంగల్ మామిడిపండ్లకు మంచి డిమాండ్

- రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి
- మార్కెట్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

కాశీబుగ్గ, మార్చి 20: వరంగల్ మామిడిపండ్లకు దేశ విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ ముసలమ్మకుంటలోని గోదాముల వద్ద పదెకరాల్లో ఏర్పాటు చేసిన మామిడిపండ్ల మార్కెట్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. గతంలో జక్కలొద్దిలో పండ్ల మార్కెట్‌కు స్థలం కేటాయించగా, చాలా దూరం కావడంతో ఇక్కడ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మామిడి కొనుగోలు కోసం పక్క రాష్ట్రాల నుంచి వచ్చే రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మార్కెట్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం అధిక మామిడి దిగుబడి తీసుకొచ్చిన రైతు నిమ్మాని శేఖర్‌ను సన్మానించారు. టన్ను మామిడికాయ ధర టన్నుకు రూ. 1.22 లక్షలు రికార్డు ధర పలికింది. కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జేడీఎం ఉప్పుల శ్రీనివాస్, డీడీఎం ఒడితల పద్మవతి, డీఎంవో కలకోట్ల సురేఖ, కార్యదర్శి జి.రెడ్యా, హార్టికల్చల్ అధికారి సంగీతలక్ష్మి, చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, వ్యాపారులు పాల్గొన్నారు.

ఎస్‌టీపీలకు వెంటనే స్థలం కేటాయించాలి

వరంగల్: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఎస్‌టీపీల కోసం వెంటనే స్థలాలు కేటాయించాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బల్దియా కౌన్సిల్ హాల్‌లో మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో కలిసి యూజీడీ, భద్రకాళీ చెరువు పూడికతీత పనులు, వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణపై సమీక్షించారు. యూజీడీ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. గ్రేటర్‌లోని 66 డివిజన్లను 11 జోన్లుగా విభజించామని కన్సల్టెన్సీ ప్రతినిధులు తెలిపారు. 11 సీవరేజ్ టీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, ఇందులో భాగంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో 9 ఎస్‌టీపీ నిర్మాణం కోసం సర్వే చేశామని, మరో నాలుగు ఎస్‌టీపీల కోసం స్థలం కేటాయిస్తే వెంటనే సర్వే పూర్తి చేసి డీపీఆర్‌ను సమర్పిస్తామని కన్సల్టెన్సీ ప్రతనిధులు వివరించారు. డీపీఆర్ బాధ్యతలు చేపట్టిన బిల్డ్‌కాన్ సంస్థ ప్రతినిధి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్‌టీపీ తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నగరంలో 2025 జనాభా దామాషా ప్రకారం ప్రణాళికలు చేస్తున్నామని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే వివరించారు. తాగునీటి ఎద్దడిపై మంత్రి సురేఖ పలు ఆదేశాలు చేశారు. గ్రేటర్‌తోపాటు మండలానికో ప్రత్యేక అధికారిని నియమించి తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వరంగల్, హనుమకొండ కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్య మంత్రికి తెలిపారు.

వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ప్రారంభం

పోచమ్మమైదాన్: వరంగల్ దేశాయిపేటలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను మంత్రి సురేఖ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ సత్యశారద అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్‌లో మహిళల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కవిత, సురేశ్‌జోషి, కుమారస్వామి, పోశాల పద్మ, సువర్ణ, అనిల్, ఉమ, డీఆర్డీవో కౌసల్యాదేవి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. అనంతరం నర్సింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు మంత్రి సర్టిఫికెట్లు అందజేశారు.

ఖోఖో పోటీలకు ఫిజికల్ డైరెక్టర్ గోగు నారాయణ ఎంపిక

కరీమాబాద్, మార్చి 20: ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయీస్ ఖోఖో పోటీలకు రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్న గోగు నారాయణ ఎంపికయ్యారు. జనవరిలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో ఫైనల్ సెలక్షన్స్‌లో జిల్లా తరపున పాల్గొని అతడు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ నెల 21 నుంచి న్యూఢిల్లీలో జరగనున్న పోటీల్లో నారాయణ పాల్గొననున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్
★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-000

CHANGE OF NAME
★ I, SURESHKUMAR CHANCHAL (New Name), W/o. Vardelli Shravan Kumar, R/o. 15-6/1, Opp. Forest Office, Narsampet, Warangal, Rural, Pin-506 132, TS, have Changed My Name from CHANCHAL VARDELLI to SURESHKUMAR CHANCHAL for all purposes.
NT-330915

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

CHANGE OF NAME
I Dhumala Srujana, W/o. Dhumala Ramesh, H.No.1-36. Mallampally Village and Mandal, Mulugu Dist. My son name and Surname Changed from DUMALA MEGHANATH to DHUMALA MYTHRINATH S/o Dhumala Ramesh for all purposes.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అప్పుల ఊబిలో కార్యదర్శులు

- గ్రామాల అభివృద్ధికి విడుదల కాని నిధులు
- ఇబ్బంది పడుతున్న కార్మికులు
- నిధులు విడుదల చేయాలని వేడుకోలు

వర్ధన్నపేట, మార్చి 20: గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో కార్యదర్శులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో కార్యదర్శులు గ్రామ పాలనను చూసుకుంటున్నారు. తాగునీటి సరఫరా, విద్యుద్దీపాల ఏర్పాటు, జీపీ ట్రాక్టర్ల నిర్వహణ, మరమ్మతులు, క్లోరినేషన్ పనులను కార్యదర్శులే నిర్వహిస్తున్నారు. వీటి నిర్వహణకు ప్రతి నెలా రూ. 30 వేల నుంచి రూ. 50 వేలు, పెద్ద గ్రామ పంచాయతీల్లో రూ. 50 వేల నుంచి రూ. 80 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. స్టేట్ ఫైనాన్స్ నిధులు గత రెండేళ్లుగా గ్రామ పంచాయతీలకు అందడం లేదు. దీంతో పంచాయతీ కార్యదర్శులు పన్నులు మాత్రమే వసూలు చేస్తూ జీపీ నిర్వహణ చేపడుతున్నారు. కానీ, పన్నులు సకాలంలో వసూలు కాకపోవడంతో పంచాయతీల నిర్వహణ కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడాల్సి వస్తుండడంతో కార్యదర్శులు మనోవేదనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని కార్యదర్శుల యూనియన్ రాష్ట్ర ప్రతినిధులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేదని వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ఒక్కో కార్యదర్శి రూ. 8 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు అప్పు చేసినట్లు తెలుస్తున్నది. ఎంపీడీవోలు, డీపీవోలకు కూడా కార్యదర్శులు వినతిపత్రాలు అందించారు. నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో జీపీ కార్మికులు కూడా పనులు చేసేందుకు వెనుకంజ వేసే పరిస్థితి ఉండడంతో కార్యదర్శులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ప్రత్యేక అధికారులు ఏమాత్రం పట్టనట్లు ఉండడం వల్ల కార్యదర్శులపై భారం పెరుగుతున్నది. తప్పనిసరి పరిస్థితుల్లో కార్యదర్శులు అప్పులు తెచ్చి కార్మికులకు వేతనాలు ఇవ్వడం, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడితే మరమ్మతు చేయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలకు నిధులు విడుదల చేయాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇల్లందలో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

సీఈవో కోసం దరఖాస్తుల ఆహ్వానం

నర్సంపేట, మార్చి 20: నర్సంపేట, ఖానాపురం భారతమ్మ రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో సీఈవోగా పని చేయడానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంఘం చైర్మన్ మోటూరి శ్వేత, వైస్ చైర్మన్ ఎడ్ల నాగమణి తెలిపారు. బీఎస్సీ అగ్రికల్చర్, బీఎస్సీ డిప్లొమా ఆపై చదువుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుందని, నర్సంపేట, ఖానాపురం, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలకు చెందిన ఆసక్తి ఉన్న యువకులు నర్సంపేటలోని ఆదర్శ మండల సమాఖ్య కార్యాలయంలో ఈ నెల 21, 22వ తేదీల్లో సాయంత్రం 4 గంటల్లోపు దరఖాస్తులు అందించాలని సూచించారు.

మరియపురం సందర్శన

గీసుగొండ, మార్చి 20: జాతీయ ఆదర్శ గ్రామమైన మరియపురాన్ని గురువారం రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో పర్యటించారు. వారికి గ్రామాభివృద్ధిని మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి వివరించారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు తాగునీటి నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో తాగునీటి, పారిశుధ్య నిర్వహణ, హరితహారంలో మొక్కలు నాటి సంరక్షించడాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో కౌసల్యాదేవి, డీపీవో కల్పన, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీవో ప్రభాకర్, గంగదేవి పల్లి శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి

గీసుగొండ, మార్చి 20: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి చూపించిందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గుడా సాయిరాం విమర్శించారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యారంగానికి కేవలం 7.57 శాతం నిధులు కేటాయించడం దారణమన్నారు. ఆయన వెంట విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు, వంశీ, సాహితి, విజయ్ పాల్గొన్నారు.

దేశాయిపేటలో గుట్కాల పట్టివేత

వరంగల్‌చౌరస్తా, మార్చి 20: వరంగల్ దేశాయిపేటలో ఇంతేజార్‌గంజ్ పోలీసులు రూ. 30 వేల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బుధవారం రాత్రి 11 గంటలకు తనిఖీలు నిర్వహించి వ్యాపారిపై కేసు నమోదు చేశారు.

'కొత్త రేషన్ కార్డులు అందించాలి'

నెక్కొండ, మార్చి 20: అర్హులకు కొత్త రేషన్ కార్డులు అందించిన తర్వాతే రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు ఎన్నో ఏళ్ల నుంచి అమలవుతున్నాయని గుర్తుచేశారు. కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయాల్సి ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. రేషన్‌కార్డు తప్పనిసరి అని ప్రభుత్వం ప్రకటించిందని, కొత్త కార్డులు ఇవ్వకుండా పథకాన్ని ప్రారంభిస్తే యువత నష్టపోతుందని తెలిపారు.

ఇత్తడి తొడుగు బహూకరణ

ఖానాపురం, మార్చి 20: మండలంలోని బుధరావుపేట భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ గర్భగుడి ప్రధాన ద్వారానికి గ్రామానికి చెందిన జటంగి గంగ-సోమయ్య దంపతులు రూ. 65 వేల విలువైన ఇత్తడి తొడుగు అందించారు. ఈ మేరకు గురువారం ఆలయ కమిటీ చైర్మన్ మహాలక్ష్మీ వెంకటనర్సయ్యకు బహూకరించారు. కార్యక్రమంలో చెడుపాక ఉపేందర్, అర్చకులు వేణుస్వామి, ఓరుగంటి పుల్లయ్య, మేమాంబరాచారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

బాబు(ఫైల్)

కరీమాబాద్, మార్చి 20: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన ఘటన మామునూరు పోలీస్‌స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గురువారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో పోచమ్మమైదాన్‌కు చెందిన సిరబోయిన బాబు(63) నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

గిర్మాజీపేట, మార్చి 20: జిల్లాలో ఇంటర్ పరీక్షలు గురువారం ముగిశాయి. సెకండియర్ పరీక్షలో చివరి రోజు 5,490 మంది విద్యార్థులకు 5,329 హాజరు కాగా, 161 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో తెలిపారు. మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య

ఖిలావరంగల్, మార్చి 20: మద్యానికి బానిసై ఒకరు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం వరంగల్-చింతలపల్లి రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ పీ రాజు కథనం ప్రకారం.. హనుమకొండ బొక్కలగడ్డ కొత్తూరుకు చెందిన కిరాణం షాపు నిర్వాహకుడు పోతార నరేశ్(48) మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు అతడికి హనుమాన్ మాల వేయించారు. మద్యం మానడం ఇష్టం లేని అతడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

నేడు ప్రపంచ కవితా సమ్మేళనం

పోచమ్మమైదాన్, మార్చి 20: ఐక్యరాజ్య సమితి తరపున ప్రతి పాదించిన ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురుస్కరించుకుని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని అశోక హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రపంచ కవితా సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు సిరాజోద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 'వరల్డ్ పీస్ పోయెట్స్ మీట్' శీర్షికతోపాటు కవులకు 'ప్రపంచం ఏమవుతుంది' అనే ఉప శీర్షికను కవిత అంశంగా ఇవ్వనున్నట్లు సంస్థ అంతర్జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ సురేశ్ తెలిపారు. ఈ సమ్మేళనంలో తెలుగు రాష్ట్రాల నుంచి వందలాది కవితలు వచ్చాయని, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లిషు భాషాలతో బహు భాషా కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

'కార్మికులకు ఒకపూట పని కల్పించాలి'

నర్సంపేట, మార్చి 20: ఎండలు తీవ్రమైనందున నర్సంపేట మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఒకపూట పని కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటి సభ్యుడు హన్మకొండ శ్రీధర్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. యశోద, మరియా, ఉమా, ఉపేంద్ర పాల్గొన్నారు.

'పది' పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

- అధికారులు నిబంధనలు పాటించాలి
- పిల్లలకు ఆల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, మార్చి 20: జిల్లావ్యాప్తంగా శుక్రవారం ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ సత్యశారద విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారం ఆమె గూగుల్ మీట్ ద్వారా పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్లతో సమీక్షించారు. విద్యాశాఖ జారీ చేసిన నిబంధనలు విధిగా పాటించి, ప్రశాంతంగా పరీక్షలు జరిగే చూడాలన్నారు. అలాగే, టెన్త్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

అన్ని సెంటర్లలో ఏర్పాట్లు పూర్తి

నర్సంపేట/నల్లబెల్లి/చెన్నారావుపేట/రాయపర్తి/సంగెం/గీసుగొండ: నేటి నుంచి జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. నర్సంపేట పట్టణంలో విద్యార్థుల సౌకర్యార్థం అధికారులు 6 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే, నల్లబెల్లి మండలకేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌తోపాటు కారుణ్యజ్యోతి పాఠశాలలో ఏర్పాట్లను ఎస్సై గోవర్ధన్ గురువారం పరిశీలించారు. అన్ని వసతులు కల్పించినట్లు ఎంఈవో అనురాధ తెలిపారు. అలాగే, చెన్నారావుపేటలోని జడ్పీహెచ్‌ఎస్, అమీనాబాద్ మోడల్ స్కూల్‌ను ఎస్సై రాజేశ్‌రెడ్డి, ఎంఈవో బైరి సరళ పరిశీలించారు. రాయపర్తి మండలంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పించినట్లు ఇన్‌చార్జి ఎంఈవో మామునూరి శ్రీధర్ తెలిపారు. సంగెం, గవిచర్ల మోడల్ స్కూల్‌లోని పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో రాము తెలిపారు. గీసుగొండ జడ్పీహెచ్‌ఎస్, ధర్మారం ఉన్నత పాఠశాల, మరియపురంలోని సెయింట్‌జాన్స్ హైస్కూల్‌లో సెంటర్లు ఏర్పాటు చేశామని ఎంఈవో సాంబయ్య వెల్లడించారు.

శభాష్ ప్రశాంత్

- పేదరికాన్ని అధిగమించి వైద్య విద్య పూర్తి
- గ్రామస్తుల అభినందనలు

నల్లబెల్లి, మార్చి 20: విద్యకు పేదరికం అడ్డుకాదని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు నిరూపించాడు. ఎంబీబీఎస్, డాక్టర్ ఆఫ్ మెడిసిన్ పూర్తి చేసి యువతకు ఆదర్శంగా నిలిశాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన ఈర్ల రవీందర్-విజయ దంపతులకు కిరణ్, ప్రశాంత్ కుమారులు. పిల్లల చదువు కోసం రవీందర్ తన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని అమ్మి ఉన్నతంగా చదివించాడు. అనంతరం నిత్యం తన భార్యతో కలిసి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిన్న కుమారుడు ప్రశాంత్ డాక్టర్ కావాలని కలలు కన్నాడు. ఈ క్రమంలో అతడు ఎంసెట్‌లో సీటు సాధించి 2013 అక్టోబర్ ఆదిలాబాద్‌లోని రిమ్స్ మెడికల్ కళాశాలలో వైద్య విద్యలో చేరాడు. 2019లో ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టా అందుకున్నాడు. అనంతరం కరోనా మహమ్మారి వల్ల రెండేళ్లు ఇంటి వద్దే ఉన్నాడు. తర్వాత పీజీ సీటు కోసం ఎంట్రెన్స్ రాసి 2022లో మహారాష్ట్రలోని డివై పాటిల్ మెడికల్ కళాశాలలో చేరాడు. మూడేళ్ల కోర్సు పూర్తి చేసుకున్న ప్రశాంత్ గత జనవరి 18న ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ గ్లోబల్ నెట్‌వర్క్ ఫర్ మెడికల్ హెల్త్ ప్రొఫెషన్స్, బయోథిక్స్ ఎడ్యుకేషన్ ద్వారా సెక్రటరీ జనరల్ డాక్టర్ వేదప్రకాశ్ మిశ్రాతోపాటు డాక్టర్ బి.రాయ్ చేతులమీదుగా జనరల్ ఫిజిషియన్ పట్టా అందుకున్నాడు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన ఈర్ల కిరణ్ డాక్టర్ కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అతడిని అభినందించారు.

ఆధునిక పరికరాలు వినియోగించుకోవాలి

కలెక్టర్ సత్యశారద

డ్రోన్ స్ప్రేయర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

కాశీబుగ్గ, మార్చి 20: రైతులు మారుతున్న కాలాన్ని బట్టి ఆధునిక వ్యవసాయ పరికరాలు వినియోగించుకోవాలని కలెక్టర్ సత్యశారద సూచించారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో గురువారం ఆమె మన అగ్రిటెక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన డ్రోన్ స్ప్రేయర్ మేళాను కలెక్టర్ ప్రారంభించి స్టాళ్లను పరిశీలించారు. అలాగే, మన అగ్రిటెక్ చైర్మన్ పాశికంటి రమేశ్ ఛాయచిత్రాల ద్వారా రైతులకు ఆధునిక పరికరాలపై వివరించారు. రైతులకు రమేశ్ అందజేస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ అన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జేడీఎం ఉప్పుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ కార్యదర్శి జి.రెడ్యా, చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, చింతపల్లి వీరారావు, వ్యాపారులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

మాట్లాడుతున్న సీఐ సాయిరమణ

ఖానాపురం, మార్చి 20: యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని దుగ్గొండి సీఐ సాయిరమణ సూచించారు. బుధరావుపేట మోడల్ స్కూల్‌లో గురువారం మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత గంజాయి, గుడుంబా బారినపడి విలువైన జీవితాన్ని వృథా చేసుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్‌క్రైం రోజురోజుకూ పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలియని వారి నుంచి ఫోన్‌కాల్స్ వస్తే అప్రమతంగా ఉండాలని సూచించారు. బాలికలు ఆపదలో ఉన్నప్పుడు చైల్డ్‌లైన్ 1098ను వినియోగించుకోవాలన్నారు. అనంతరం టెన్త్ పరీక్షలపై సమీక్షించారు. సదస్సులో ఎస్సై రఘుపతి, ప్రిన్సిపాల్ పెరక సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో టీచర్లకు నగదు రహిత హెల్త్ కార్డులు

శ్రీపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

నెక్కొండ, మార్చి 20: త్వరలోనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత చికిత్సలు అందించేందుకు హెల్త్ కార్డులు అందిస్తారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన తర్వాత తొలిసారిగా తన సొంత మండలం నెక్కొండకు గురువారం వచ్చిన సందర్భంగా జడ్పీహెచ్‌ఎస్‌లో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో రత్నమాల, నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రంగారావు, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాపోలు యాకయ్య, నల్లబెల్లి మండల అధ్యక్షుడు మహేందర్, మండల మహిళా అసోయేట్ అధ్యక్షురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23న హనుమకొండలో 'ఉగాది జాతర-2025'

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కళాకారులు

పోచమ్మమైదాన్, మార్చి 20: జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'కళల జాతర-2025' ఉగాది పురస్కారాల పోస్టర్లను పోచమ్మమైదాన్ సెంటర్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 23న ఉగాది పురస్కారాలను హనుమకొండలోని డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ ప్రాంగణంలో తెలంగాణలోని ప్రతిభ గల కళాకారులకు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు జడల శివ హరిత తెలిపారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం అధ్యక్షుడు ఆడెపు రవీందర్, అమ్మ నాన్న ఆనాథ ఆశ్రమం చైర్మన్ సీతామహాలక్ష్మి, జనగాం రాము, తోట రవీందర్, పిట్ట రాజేంద్రప్రసాద్, కృష్ణశాస్త్రి, మార్గ